TREDA
Telangana Real Estate
Developers Association

# 6వ ట్రెడా ప్రాపర్టీ షోను ప్రకటించిన ట్రెడా

**- హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో అక్టోబర్ 2 నుంచి ప్రారంభం కానున్న మూడు రోజుల ప్రాపర్టీ షో - ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు**

**హైదరాబాద్, 24 సెప్టెంబర్ 2015:** తెలంగాణ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ (ట్రెడా) నేడిక్కడ 6వ **ట్రెడా ప్రాపర్టీ షో** 2015ను ప్రకటించింది. ఈ ప్రాపర్టీ షో, హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో అక్టోబర్ 2,3,4 తేదీల్లో జరుగనుంది. గౌర హాల్‌మార్క్ టౌన్‌షిప్ ప్రై.లి. ఈ ప్రాపర్టీ షోకు ప్లాటినమ్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ప్రెస్టీజ్ గ్రూప్, వాసవి గ్రూప్ గోల్డ్ స్పాన్సర్స్‌గా వ్యవహరిస్తున్నాయి. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ ప్రాపర్టీ షోకు సిల్వర్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ప్రెస్టీజ్ గ్రూప్ మరియు ఎన్‌సీఎల్ వింటెక్ ఇండియా లిమిటెడ్‌ఈ ప్రాపర్టీ షోకు హాల్ స్పాన్సర్స్‌గా ఉన్నాయి. హైదరాబాద్ మెట్రో రైల్, బహుళజాతి సంస్థలు తమ ప్లాంట్‌లను నె లకొల్పడం, హైదరాబాద్‌లో పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రప్రభుత్వం తన చర్యలను ముమ్మరం చేయడం వంటి వాటితో హైదరాబాద్ మరియు తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా కూడా రియల్టీ రంగంలో చోటు చేసుకుంటున్న వృద్ధికి 6వ **ట్రెడా ప్రాపర్టీ షో** 2015 సాక్షిగా నిలుస్తోంది.

ఆస్తి కొనుగోలుదారులు, వ్యాపార అగ్రగాములు, ఇన్వెస్టర్లు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, కన్సల్టెంట్లు, డెవలపర్లు, ప్రభుత్వ అధికారులు, మేనేజర్లు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, విద్యార్థులు తదితర వర్గాలకు చెందిన వారంతా ఈ ట్రెడా ప్రాపర్టీ షోలో పాల్గొననున్నారు.

180 స్టాల్స్‌తో ప్రదర్శన రూపుదిద్దుకోనుంది. అగ్రగామి రియల్ ఎస్టేట్ డెవలపర్లు, బిల్డర్లు, హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలు, మెటీరియల్ తయారీదారులు, ఇంటీరియర్ డిజైనర్లు, సరఫరాదారులు, బ్యాంకులు ఈ షోలో పాల్గొని తమ తాజా ప్రాపర్టీలు, సేవల గురించి కొనుగోలుదారులకు వివరించనున్నారు. గత ఏడాది ట్రెడా ప్రాపర్టీ షోకు 60,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యారు. ఈ ఏడాది వీరి సంఖ్య మరింత పెరగగలదని భావిస్తున్నారు.

ఈ సందర్భంగా **ట్రెడా అధ్యక్షుడు శ్రీ పి.దశరథ్ రెడ్డి** మాట్లాడుతూ, "ట్రెడా ప్రాపర్టీ షో 2015 ప్రకటించడం మాకెంతో ఆనందదాయకం. మరింత మెరుగైన యాక్సెస్ కల్పించడంతో పాటుగా ఉభయతారకంగా ఉండేలా రాష్ట్ర రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు కొనుగోలుదారులను ఒక్కచోటుకు తీసుకు రావడమే ఈ ప్రాపర్టీ షో లక్ష్యం. గత ఐదు షోలకు చక్కటి స్పందన లభించింది. ఈ ఏడాది అంతకు మించిన స్పందన లభించగలదని ఆశిస్తున్నాం" అని అన్నారు.

అగ్రగామి బిల్డర్లు, సరఫరాదారులు ఇందులో పాల్గొంటున్నారు. హోమ్ ఆటోమేషన్ విభాగం కూడా ఇందులో పాల్గొంటోంది. ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్, ఎస్‌బీఐ, డీహెచ్ఎఫ్ఎల్, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్, ఐసీఐసీఐ, ఎస్‌బీహెచ్, ఆంధ్రా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా బుల్స్ హౌజింగ్ ఫైనాన్స్, ఎల్ & టి హౌజింగ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, జిఐసి హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తదితర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఈ ప్రాపర్టీ షోలో పాల్గొంటు న్నాయి. సందర్శకులకు ఇవి ప్రత్యేక సేవలు అందించనున్నాయి.

**ట్రెడా ప్రాపర్టీ షో**

**తేదీలు:** 2014, అక్టోబర్ 2,3మరియు 4 (అందరూ ఆహ్వానితులే. ప్రవేశం ఉచితం)

**సందర్శన వేళలు:** ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

**వెన్యూ:** హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ (ఎన్‌సిఎల్ వింటెక్ హాల్ మరియు ప్రెస్టీజ్ హాల్)

**తెలంగాణ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ (ట్రెడా):**

రియల్ ఎస్టేట్ డెవపర్లకు ప్రాతినిథ్యం వహించేందుకు మరియు వారి ప్రయత్నాలను సమన్వయం చేసేందుకు ఏర్పడిన అసోసియేషన్ తెలంగాణ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్. ఉద్దీపిత అభివృద్ధికి వీలుగా విధాన నిర్ణయాలు తీసుకునే అధికారులు, సంస్థలతో సమన్వయం కోసం మరియు రియల్ ఎస్టేట్ స్నేహపూర్వక విధానాలు మరియు సేవల వ్యవస్థలు అమలు అయ్యేలా చూసేందుకు పరిశ్రమ తరపున ట్రెడా ప్రాతినిథ్యం వహిస్తూ ప్రభుత్వంతో ఇంటరాక్ట్ అవుతూ, ట్రెడా తెలంగాణ రాష్ట్రానికి తన సేవలను అందిస్తోంది. నార్కెడో నేషనల్ ద్వారా కేంద్ర ప్రభుత్వ విధానాలపై చురుగ్గా వ్యవహరిస్తున్న నార్కెడో తెలంగాణ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకటి ట్రెడా. పారదర్శకత పెంపు, విశ్వసనీయత పెంపు, డెవలపర్లు / బిల్డర్లు మరియు ప్రాపర్టీ కొనుగోలుదారుల మధ్య విశ్వాసం పెంచడంలోనూ ట్రెడా కీలక పాత్ర వహిస్తోంది. రియల్టీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులతో సహా సుమారు 250 మంది ట్రెడాలో సభ్యులుగా ఉన్నారు. జాతీయ, ప్రాంతీయ సంస్థలను సమన్వయం చేసుకోవడం ద్వారా సభ్యుల మరియు ఆసక్తిగల ఇతర వర్గాల అవసరాలను తీర్చేందుకు ఇది ప్రయత్నిస్తోంది. ప్రకృతితో సమారస్యపూర్వక రీతిలో, సమాజ జీవన నాణ్యం మెరుగుపరిచేందుకు వినూత్నచర్యలను కూడా ఇది చేపడుతోంది. ఈ రంగంలో ఆసక్తి గల వారందరికి కూడా అగ్రగామి, విశ్వసనీయ, మార్గదర్శక చోదకశక్తిగా నిలవాలన్నది ట్రెడా సంకల్పం. ఆ దిశలో అది కృషి చేస్తోంది.

For media queries, please contact: MSLGROUP

Hari Prasad - 9618883774 / hari.prasad@mslgroup.com

Prerna - 9603970989 / prerna.vijayvargiya@mslgroup.com